


తురగా కృష్ణమోహనరావు

నేను ఆపరేషన్ చేయించుకున్న అసుపత్రిలో దోమల ప్రవీణుడికి నా మీద మా చెడ్డకోపం వచ్చింది. అతగాడు కోడి రామమూర్తి తర్వాత కో. రా. మూ. అంతటివాడు. గాలిలో ఎగురుతూన్న దోమని చేత్తో ముట్టుకోకుండా. కిచెను చాకుతో సరిగా రెండుగా చీల్చగలడట. సంగీతం పాడుతూ దోమ ఎదురొస్తే. తను భయపడకుండా దానినోట్లో ఇంట్రా వీనస్ ఇంజక్షను ఇవ్వగలడట. అతని పేరు చెప్తే దోమలు ఎక్కడివక్కడ ఆగిపోతాయట—అతని కంఠం వింటే దోమలు గుండె ఆగి చనిపోతాయట. అతన్ని దోమ సంహార ధురీణుడుగా వర్ణించవచ్చు. ఐనా అతనంతటి దోమ ప్రియుడు మరొకడు లేడట. అతనికి నా మీద మా చెడ్డకోపం వచ్చింది.

ఆసుపత్రిలో నేను పదిహేడో నంబరు గదిలో ఒక ఆదివరం చేరేసరికి, ఆగదిలో గోడలపైనా. మంచం పైనా, క్రిందా. దుప్పట్ల పొరల్లో, ఆరువేల ఏడువందల తొంభై రెండు దోమలు ఉన్నాయట సోమవారం నాటికి ఇవి నాలుగువేల వధ్నాలుగుకీ, మంగవారం నాటికి రెండువేల పదిహేనుకీ. బుధవారం నాటికి వెయ్యీ ఆరువందల తొంభై తొమ్మిదికీ తగ్గిపోయాయట. అతను గోలపెట్టాడు. నేను చేరిన నాటికంటె దోమల సంఖ్య తగ్గిన మాట నిజమేనని నేనూ ఒప్పుకున్నాను. నన్ను ఒళ్ళంతా కుచేపిన తర్వాత, ఇక కుట్ట

కలవారెవరూ నన్ను చూడ్డానికి రాకపోడం గ్రహించి. దోమలే స్వచ్ఛందంగా గుమ్మంలోనుంచీ, కిటికీల్లో నుంచీ బయటికి ఎగిరి పోయాయని నా వాదన. 'ఎక్కడికి?' అన్నాడు ఎక్స్‌పర్టు. 'వరండాల్లోకీ, మిగతా గదుల్లోకీ; రోగుల్నీ, నర్సుల్నీ, డాక్టర్లనీ హౌస్ సర్జన్లనీ, వార్డు బాయ్లీ వెతుక్కుంటూ' అన్నాను నేను. 'వరండాల్లోనూ, మిగతా గదుల్లోనూ చోటు లేదు. రోగుల, నర్సుల, డాక్టర్ల, హౌస్ సర్జన్ల, శరీరాలు మీదా చోటులేదు. వార్డు బాయిల్ని దోమలు కుట్టవు; వాళ్ళు మామూళ్లు అడుగుతారని భయం' అన్నాడు ఎక్స్‌పర్టు మళ్ళీ.

నేను గదిలో ప్రవేశించినప్పుడు దోమలెన్ని ఉన్నాయో లెక్కపెట్టి. అవి నాకు ముట్టినట్లు రసీదేమీ రాసివ్వలేదు. అందువల్ల ఆదివారంనాడు ఆరువేల ఏడు వందల తొంభై దోమలున్నాయని అతగాడు లెక్కచెపితే, నేను కళ్లప్పగించి, నోరుమూసుకు చూస్తూ కూర్చుండాల్సి వచ్చింది. బుధవారంనాడు ఆదా మొగా పిల్లాపెద్దా అన్నీకలిపి వెయ్యి ఆరువందల తొంభై తొమ్మిదే ఉన్నాయన్నా. అంటే! మరి మిగిలిన ఐదువేల వందా ఏడు దోమలూ ఏమైనట్లు?

"నేను విషంపెట్టి చంపేశాననంటావా?" అన్నాను. అతను తలకాయ ఊపాడు.

...వు యిహాం పెట్టి "హారి ని యిల్లు బంగారంగాను! మంచిపేర్లు ఇవ్వరయ్యా మీ ఆసుపత్రిలో. చెయ్యి తడపకుండా! దక్షిణ ఇవ్వకుండా ఆపరేషన్ ఐన రోగిని పక్కమీదికి చేర్చరయ్యా! నాకు విషం ఎవరిచ్చారంటావ్?" అన్నాను. అతను నిజమేనన్నట్లు సిగ్గుపడుతూ, తల వంచుకున్నాడు "పోనీ- నేనే ఐదు వేల దోమల్నీ చంపి ఉంటే—'

"ఐదువేల వందా ఏడు!" అని సరి



చేశాడతను, లెక్కలు తప్పు చెప్పడం ఆతనికి ఇష్టం ఉండదుట "పోనీ సరే, ఐదువేలావందఏడు దోమల్నీ నేనే చంపి ఉంటే— ఆ మృతకళేబరాలన్నీ ఏవీ?" అన్నాను. "ఊడ్చేసి ఉంటారు!" అన్నాడు 'ఎవరు? మీ ఆసుపత్రిలోనా? మామూలు ఇవ్వకుండానా? అన్నాను. అతను మళ్లీ సిగ్గుతో తలవంచుకున్నాడు.

నాకు దోమాభిమానివిచూస్తే జాలేసింది. అసలు అతను ఉద్యోగంలో చేరకముందు ఈ ఆసుపత్రిలో కావి,

చుట్టుపట్లగాని దోమలు ఉండేవి కాదుట! తనే లక్షలాది దోమల్ని, వేలకొలది రకాలదోమల్ని ప్రవేశపెట్టాట్ట. 'ఆరెమ్మో' లకీ, సూపర్నెంట్లకీ, వార్డు బాయిలకీ లంచాలిచ్చి, ఆసుపత్రిచుట్టూ దోమలు పెరిగే వాతావరణం అభివృద్ధి చేశాడట! కొందరు రోగుల్ని కుట్టి దోమలు చచ్చిపోతుంటే, రోగులికి రహస్యంగా మందు లిప్పించాడట! ఇతరదేశాల రోగులు ఆసుపత్రికి వస్తే, వాళ్లు తెచ్చిన దోమల్ని మన దోమల్ని జత చేర్చి, మేలురకం సంకరజాతి దోమల్ని సృష్టించాడట! ఈ విషయం రేడియోలో ఉపన్యాసాలు కూడా ఇచ్చాడట! ''మన ఆసుపత్రిలో ఉన్నన్ని రకాల దోమలు న్యూయార్కులోనూ, లండన్‌లోనూకూడా ఉండవు'' అన్నాడు గర్వంగా.

'ఔను. చింతగుంట పాలెంలోనూ, గార్గేయపురంలోనూ, ఝుంఝూరంలోనూ కూడా ఉండవు' అన్నాను నేను. అతనికి నేనన్నది అర్థం కాక-ఎందుకైనా మంచిదని ఒక నవ్వు పారేశాడు. తన థైరాయిడ్ గ్లాండుకీ లేరింక్స్‌కీ మధ్యభాగంతో వాలబోతూన్న ఒక చిన్నదోమని రెక్కలలో అవలీలగా పట్టుకుని, దాని కళ్ళల్లోకి విలాసంగా చూస్తూ, తూనిరాగాలు తీస్తూ కూచున్నాడు.

దోమకామికి నేనే హంతకుణ్ణనే అనుమానం పోలేదని నాకు తెలుసు. ఒకటి: దోమలు చచ్చిపోగా చూసినట్లు సాక్ష్యం చెప్పవాళ్ళు లకట- [illegible] టోలు మాయమైపోయి అవి హత్య కావింపబడ్డాయేమోనని కోర్టువారికి నమ్మకం కలిగించడానికి వీలుంది. రెండు: కారణం ఉంది, ప్రేరేపణ ఉంది నాకు, దోమల్ని చంపడానికి. మూడు: నా బంధువులు, స్నేహితులు అనబడే రెండు మొదలు ముప్పైరెండవ ముద్దాయిలు దోమల్ని చంపించేందుకు నాతో కుట్రలు పన్నారనడానికి నిదర్శనలు ఉన్నాయి. నాలుగు: పట్టుదలతో, కోపంతో, పగపట్టిన విద్వేష పూరిత హృదయంతో దోమల్ని విడిగానూ జాయింటుగానూ చంపడానికి నాకు అవకాశాలున్నాయి. ఐదు: హంతకుడి శరీరం పైనా, మిగిలిన కుట్రదారుల శరీరాల పైనా, కొన్ని నెత్తురు మరకలున్నాయి. హంతకుని శరీరంపై రక్తం ఆపరేషన్ టైములోనూ, ఇంజక్షన్లు పోరాటం లేకుండా తీసుకున్న సమయంలోనూ, చిందిందని డిఫెన్సువారు వాదించినా, పరీక్ష చేయిస్తే రక్తంలో కొంతభాగం దోమ రక్తం అని తేలవచ్చు. అందువల్ల దోమకామికి నేనే హంతకుణ్ణనే అనుమానం దృఢంగా కలదని నేను నిశ్చయించుకుని వరూధినిని చూసి భయపడిన ప్రవరాఖ్యుడిలా వడవడ వణికిపోయాను. ఈలోగా అనుకోని సత్సంఘటన ఒకటి జరిగింది.

అక్కడ దోమభామల్లో ఒక్కత్తె హఠాత్తుగా నా పక్క మీద నుంచి లేచి, మోహనరాగంలో తాళం వేస్తూ, అంచే

గాలిలో తిరుగుతూ, 'వనూ పా....లింపగ నడచీ....వచ్చితివా నా ప్రాణనాథా, అన్న పాటలా ధ్వనించే సంగీతంతో ఎగిరి పోయింది. వెంటనే మరోదోమ 'హల్లో బాటసారీ. ఐయామ్ పెరీసారీ' అంటూ వెళ్ళిపోయింది. మరో దోమలేమ 'Why do you marry?' Why can't you tarry?' అంటూ ఏగిరి పోయింది దోమకామి చకచక లెక్కలు వేసి, 'ఆరు వందల డెభ్భై మూడు' అన్నాడు అంటూ నేను కష్టపడి చాలా గొప్పగా చేసిన వికటాట్టహాసాన్ని వినిపించుకోకుండా వెళ్ళి పోయాడు.


కోర్టు వాళ్ళకేమిటంటీ మనమో లెక్కా ఈ ముద్దాయి వెళ్ళిపోతే, రేపు పదకొండు గురు వస్తారు. ఈ హంతకుణ్ణి ఉరితీస్తే రేపు ఇంకొకడొస్తాడు రోజూ హంతకుల్ని ఆమీనాచేత కేకపెట్టి పిలిపించి, నరకానికి, లేకపోతే జీవితాంత నరకానికి, పాస్‌పోర్టు ఇప్పించేసే జడ్జీ గారికి, మన వంటి తెలివితక్కువ అమాయకులంటే ఏం గౌరవం ఉంటుంది? నేను దోమల్ని చంపలేదని రుఢి కాగానే, దోమాభిమానికి ఈ కృష్ణమోహన్‌రావులో ఇంటరెస్టు పోయింది. దోమల వెంట అతనూ వెళ్ళిపోయాడు.

ఐతే—అసలు ఈ దోమల మంద ఎటు పోయినట్టు?

నా గది పక్కనే పదహారో నంబరు పెద్ద ... ... వాళ్ళవిగావి, చాలా ప్రఖ్యాతి వహించిన కవుల్ని, కళాకారుల్ని గావి, మనిషి మూరెడైనా రోగం బారెడైన వాళ్ళవిగావి ఉంచుతారుట. వాళ్ళని చూడ్డానికి చాలమంది వస్తూంటారు కనుక, ఆ గదివైపు చూపించడానికి ఇంత; ఆ గది చూపించడానికి ఇంత; ఆ గదిలోపలికి ఎదో వంక పెట్టి తీసుకెళ్ళి చూపించడానికి ఇంత; 'Visitors are not allowed' అనీ 'Do not disturb the patient' అనీ రాసి బోర్డులు పెట్టినా ఆ గదిలో చేరిన పేషెంటుతో ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయించడానికి ఇంత; అవి మామూళ్ళు ఉంటాయి ఆసుపత్రి ఉద్యోగులకి.

నేను ఆసుపత్రిలో చేరడానికి ముందు ఒక వారంరోజులు, తలనొప్పి చెవిపోటు తగ్గడం కోసం ఒక మంత్రిగారున్నారు పదహారో నంబరు గదిలో అంతకుముందు దూరదృష్టికి ఆపరేషన్ చేయించుకోడం కోసం ఒక జడ్జిగారు చేరారు ఒక పది రోజులు చెయ్యితడి ఆరకపోడానికి ఆరాతీయించుకోడానికి ఒక ఎక్సైజు ఆధికారి ఉన్నాట్ట పదిహేను రోజులు అంతకుముందు 'ఆ డిపార్టుమెంటులో ఉద్యోగం చేయడం మానేస్తే, మందులివ్వక్కర్లేకుండానే చెయ్యి తడి ఆరిపోతుంది' అని డాక్టర్లు సలహా ఇచ్చారుట. నేను గోళ్ళు తీయించుకోడానికని ఆసుపత్రిలో చేరితే, నా దస్తూరీ బాగుండక పోవడంవల్ల, వేళ్ళు తీయించుకోడానికని ఒకరూ, కాళ్ళుతీయి

ఊక దాసకజ్ఞమం కరు. కడుపులోనో కళ్ళ లోనో రాళ్ళు తీయించుకోడానికని వేరా కరు చదివి-ఎందుకైనా మంచిదని-అటు చాలా పెద్దరోగాల వాళ్ళకి పెద్ద రోగులకే ఇచ్చే పదహారో నంబరుకీ ఇటు చిన్న రోగాల వాళ్ళకి చిన్న రోగులకీ ఇచ్చే పద్దెనిమిదో నంబరుకీ మధ్య - పది హేడులో నన్ను పెట్టారు. నేను చేరే సరికి పదహారు ఖాళీగానే ఉంది కాని. ఆ




తర్వాత ఒక ప్రఖ్యాత సంగీత. సినీమా దర్శకుడు వచ్చి చేరారు ఆ గదిలో. దోమ లకి సంగీతం సంప్రదాయ సిద్ధంగా వస్తుంది కాబట్టి. పాపం. ఆ గది వెంటనే కూనిరాగాలు తీసే దోమలతో నిండి పోయింది. పక్క గదుల్లో దోమలు అసూ యతో కుతకుతా ఉడికిపోయాయి సహజం గానే.

నాకు కూడా సినీమాలన్నా. సంగీతం అన్నా ఇష్టం. పెళ్ళి కాక పూర్వం నా అందాన్నిగాని. నటనా శక్తినిగాని హఠాత్తుగా చూసినవాడై ఏ సినీమా డైరెక్టరో సినీమాల్లోకి తీసుకుపోతాడని కలలు కనే వాణ్ణి మా కాలేజీ హాస్టల్‌లో గల అద్దంలో మరెవరూ లేనప్పుడు చూసుకుని మురిసి పోయేవాణ్ణి. నా రూమ్ మేటు యమధర్మ రాజు వాహనంలా ఉండేవాడు ఒకసారి వాడు కూడా తన మొహాన్ని అదే అద్దంలో అంతే ముచ్చటపడి చూసుకోడం చూశాను. అద్దాలు కూడా అబద్ధాలాడతాయి. కాబో లనుకుని సినీమాల్లో చేరడం గురించి కలలు కనడం మానేశాను - కాని అద్దాలు అబద్ధాలాడితే. పెళ్ళాల ఆడతారా? భ కొంచెం కన్ను. కొంచెం ముక్కు. స్వల్పంగా చెవి. కొంచెం నోరు. జుట్టూ. తీరు బాగుంది. మంచులా మల్లెపూవులా తెల్లగా ఐతే పెళ్ళిచేసి చూడు' లో

ఎన్టీ రామారావులా ఉంటావని మా ఆవిడ మాపెళ్ళిన కొత్తలో చెప్పేది. ఆసుపత్రిలో చేరిన సినీమా డైరెక్టరుగారికి దూరం నుంచే కనబడి ఒక నమస్కారం పెట్టే వాణ్ణి నేను నమస్కారం పెడ్తూంటే. గుమ్మడి వెంకటేశ్వరరావులా ఉన్నానట ఒక నర్సు చెప్పింది.

నేను గుమ్మడిలా ఉన్నా. లేకపోయినా అందంగా ఉన్న ఒక నర్సు ఆ విధంగా అనుకోవడం సహజంగానే నాకు నచ్చింది. ఆమె కూడా నర్సు వేషంలో ఉన్న ఒక సినీమా తారలాగే ఉందని చెప్పాలి. ఆమె సినీమా డైరెక్టరుగారికి ఇంజక్షన్ ఇస్తే. డాక్టర్ సావిత్రిలా ఇచ్చేది. టెంపరేచర్ చూస్తే. డాక్టర్ విజయలలితలా చూసేది. టేబ్లెట్స్ ఇస్తే. డాక్టర్ జమునలాఇచ్చేది. డైరెక్టరుగారు ఏ మాత్రం ఏమరు పాటుగా చూసినా. దురదృష్ట వశాత్తు నర్సుగా చాకిరీ చేస్తూన్న భవిష్యత్ సినిమా తారలా కనబడేది. నర్సేకాదు- కారణం లేకా ఆయన్ను చూడ్డానికి వచ్చిన వాళ్ళలో చాలామంది భవిష్యత్ తారల్లాగో. నేపథ్య గాయకుల్లాగో ఉండేవారు. వాళ్ళల్లో ఒకతనిది చక్కని కంఠం-అని అతను అనుకునేటటువంటి కంఠం. అవసరమైనా కాకపోయినా. డైరక్టర్ గారి గుండెలపై రోజుకి పదిసార్లు స్టెతోస్కోప్ పెట్టి చూసేవాడు-కాలితో తాళం వేస్తూ-తాళానికి వీలుగా కూనిరాగం తీస్తూ ఇతని ఆదితాళానికే. త్రిపుటకీ అనుగుణంగా ఆయన గుండెలు కొట్టుకునేది. ఇతను బ్లడ్ ప్రెషర్ చూడ్డానికి వస్తూంటే ఆయన బ్లడ్‌ప్రెషర్ ఆకాశమంత ఎత్తు లేచేది. కొంత కాలానికి ఆయన నిజంగానే ఖాయిలా పడ్డాడు.

పెద్ద దేముడి దర్శనానికి పోయిన వాళ్ళు పక్కనే చిన్న దేముడి గుడికి కూడా పోయి. చిన్న నమస్కారం పెట్టి చిన్న పూజారి చేతుల్లో లెక్ఖపెట్టి చిన్న దక్షిణ ఇచ్చి వచ్చినట్టు - సినిమా. సంగీత దర్శక భక్తులు అప్పుడప్పుడు నా గదిలోకి కూడా తొంగి చూసి. ఒక నమస్కారం పారేసేవారు. ఎందుకైనా మంచిదని: 'డైరక్టరుగారి గది పక్కని కనీసం అసిస్టెంట్ డైరక్టరైనా జబ్బుపడి ఉండడా!' అని. ఆయన గది వేసుకున్నప్పుడు. గుంపులుగా వచ్చిన అందమైన అమ్మాయిలు. అంత అందంగా లేని అమ్మాయిలు. వాళ్ళ మొగుళ్ళు తాతలు. అత్తలు. మామలు వెంటరాగా. చంకన పిల్లల్ని వేసుకొచ్చి డోర్ కర్టెన్ లోంచి నా దర్శనం చేసుకునేవారు. 'గుమ్మడి' అని ఒకరూ; 'కాదెహై. అల్లు రామలింగయ్య' అని ఇంకొకరూ! 'ఎస్వీ రంగారావు' అని ఒకరూ; కాదెహై. పద్మనాభం' అని ఇంకొకరూ; ఒకళ్ళనొకళ్ళు తోసుకుంటూ మాటాడుకొంటూంటే. నేనుఘంటసాలలా పోజు పెట్టి. ఎందుకైనా మంచిదని





వాళ్ళకి వినబడకుండా కూని రాగాలు, తీసే వాణ్ని. పొరపాటున నేనటు చూస్తే-వాళ్ళు నాకో నమస్కారం జాయింట్‌గా పారేసే వారు. నేను తిరిగి ఒకటో రెండో పారేసే వాణ్ణి.

నేను వరండాలోకి పోతే, భక్తులు ఒక ప్పుడు నన్ను చుట్టుముట్టి, ఆటోగ్రాపు లడిగేవారు. "ఏమిటయ్యా మీ పిచ్చిగాని! నేను కూడా ఒక ఆర్టిస్టునే? ఆ త్యాగ రాజుల వారిముందు (ఒక నమస్కారం). పురందరదాసుల వారి ముందు (నమ స్కారం), ప్రెవిస్లా విస్కీ గారి ముందు (నమస్కారం), సత్యజిత్ రే గారిముందు —నేనూ ఒక ఆర్టిస్టునే?" అనేవాణ్ని.

'అబ్బెబ్బే-మీరలా అనకూడదండి—మరి మా కోరిక మీద 'గాలి' వాడొక భక్తుడు. నేను చిత్తూరు నాగయ్యలా ఒక సారి గాలి లోపలికి పీల్చి —సీరియస్‌గా మొహం పెట్టి—'ఎందరో మహాను భావులు-అందరికీ వందనములు' అనో మేఘాల్లోకి చూస్తూ, సినిమా డైలాగులా Where is fox? Where is Heavenly Abode?' అని ఇంగ్లీషు రాని వాళ్ళ దగ్గర; 'నక్కా కహా? నాక్‌లోక్ కహా?' అని తెలుగు హిందీ రాని వాళ్ళ దగ్గర అనేసి-బరువుగా లోపలికి వచ్చేసే వాణ్ని. ఆటోగ్రాఫ్ ఇస్తే-మళ్ళా మన మొహం చూసేవాడెవడు?—ఎంత బాగుణ్ణా?

కొందరు నన్ను చూసి డైరక్టరుగారి పి. ఏ. ననుకున్నారు. ఒకసారి తెల్లవారగట్ల నేను బయటకి వచ్చేసరికి-ఒక అరవాయన పిలక జుట్టు ముడేసుకుని, శృతి పెట్టి పక్కన పెట్టుకుని, మేడ మెట్లమీద భవిష్యత్తులోకి ఆశగా చూస్తూ కూచున్నాడు.. నన్ను చూసి పరుగెత్తుకొచ్చి. ఒక పావలా చేతిలో పెట్టి 'ఇది పావలా కాదు, మీరు రూపాయి పావలా అనుకోవాలి. తెల్లవారేలోగా నాకు వారి దర్శనం చేయించాలి' అన్నాడు 'నాకు వీలుపడదు స్వామీ' అన్నాను. అతగాడు వెంటనే మిగిలిన రూపాయికూడా ఇచ్చేసి 'మీరలా అంటే కాదు వారిని నేను లేపను. సుప్రభాతం పాడి, పిల్లిలా బయటకి వచ్చే వస్తా' అన్నాడు, మరొకసారి ఒకతను రాత్రి పన్నెం[illegible]లకి, ఒంటి గంటలకి మధ్య వరండాలో నా గది ముందు పచార్లు చేస్తూ, స్టేజి కంఠంతో 'వచ్చిరి సోదరుల్ సుతులు—' అని పద్యంపాడి, రాగం మొదలెట్టాడు. నేను బయటకెళ్ళి 'నాయనా, ఏం చేస్తాం? కష్టాలు అందరికీ వస్తూనే వుంటాయ్, భరించుకోవాలి ఆసుపత్రిలో అందరూ వచ్చి పోయినా? ఒకణ్ణీ ఏడ్చి చావనివ్వరు. అలా గుట్టుగా ఏడుస్తూ, బయటకి పోయి, తదనంతర కార్యక్రమం చూసుకో' అన్నాను. అతను నా వైపు తెల్లబోయి చూసి-'డైరక్టరుగారు ఈ రూమ్‌లో ఉండరాండీ?' అంటూ వెళ్ళిపోయాడు.

ఇంకొకసారి మరొకతను పగలే మెలికలు తిరుగుతూన్నట్టు నడుస్తూ నా దగ్గరకి వచ్చి సిగ్గు సిగ్గుగా. 'మేష్టారూ. డైరెక్టరుగారునల్లగాఉంటారాండి మీలాగ? లేకపోతే నాలాగ చామన చాయాండి?' అని అడిగాడు. 'మనలాగ నల్లగానే ఉంటారు.' అన్నాను నేను. నేను అతని వైపు కోపంగా చూసినా అతను అర్థం చేసుకోలేదు. అంతేనండి. మేష్టారూ. మీరు రైటు. ఆయన పుట్టింది పిడపట్టు. మా పక్క ఊరికి అటుపక్క ఊరికి పక్క ఊరే! మా కందరికీ తెలుసు ఆయన నల్లగ ఉంటాడని.' అన్నాడు. 'మరెందుకడిగారండి. మేష్టారూ ఆ ప్రశ్న?' అడిగాను నేను. 'మా గేదెలూ, వాళ్ళ మేనమామగారి గేదెలూ ఒక దొడ్లోనే మేసేవండి!' అన్నాడు 'అల్లాగా!' అన్నాను నేను 'నేనిప్పుడు ఇక్కడే పేష్ ఖానాలో ఉంటున్నానండి డైరెక్టరుగారు ఆసుపత్రిలో ఉన్నారని తెలిసి, నిన్నరాత్రి మా చెల్లెలూ, ఇంటావిడా వచ్చి-ఎవర్ని చూశారో మరి? డైరెక్టరుగారు ఎర్రగా దీపంలా ఉన్నారని చెప్పారండి "ఛస్. నల్లగా ఉంటాడే" అంటే నమ్మరే! నేను చాలా పట్టుదల మనిషినండి నేనే చూద్దామని చక్కగా వచ్చానండి' అన్నాడు అతను మళ్ళీ ఈలోగా పదహారోనంబరు గది తలుపు తెరుచుకుని, ఒక డాక్టరుగారు లోపలికి వెళ్ళారు. ఇతను చెంగున లేడిలా గెంతి. స్తంభం పక్కన తీగలా నిలబడి.




ఒక చూపు చూసేశాడు. అరనిమిషంలో నవ్వుతూ తిరిగొచ్చి—'నలుపేనండి మీ లాగ! ఎరుపెక్కడ నా మొహం! వస్తానండి' అంటూ తలకాయాడించుకొంటూ వెళ్ళిపోయాడు.

అతను తలకా యాడించుకొంటూ పోతూంటే. అతని ఆలోచిల్ని అనుకరిస్తూ పందొమ్మిదో. ఇరవై ఏదో దోమలు అతన్ని ప్రదక్షిణం చేస్తూ వెళ్ళిపోయాయి అతని చెల్లెలూ, ఇంటావిడా కూడా కొన్ని దోమల్ని ఆకర్షించి ఉంటారు కృతిపెట్టి ఆసామిమేలు కొలువులు పాడి కొన్ని దోమల్ని కొనిపోయి ఉంటాడు. సోదరులూ, సుతులూ పోయినాయన కూడా, పాపం, కొన్ని దోమల్ని తన వెంటవేసుకునే పోయుంటాడు ఆ మాట కొస్తే- సినీమా డైరెక్టరుగారిని చూడ్డానికి వచ్చిన భక్తజనం ఆయన్ని పలకరించనువికి వచ్చిన సినీమా జనం. ఆ సినీమాజనం యొక్క భజన జనం. అందరూ తమ వంతు దోమల్ని పట్టుకుపోయే ఉంటారు.

నేను దోమకామికి కబురంపి ఈ సంగతి చెప్పాను. ఆయన నవ్వేడు కులాసాగా. ఖుషీగా ఆనందంగా నవ్వేడు. అప్పటికే లెక్కలు వేయించాట్ట. భక్తజనం వెనక వెళ్ళిన దోమల సంఖ్య ఆరువేల మూడు వందల ఎనభయితొమ్మిదని తేలిందని. మధ్యలో ఆసుపత్రి దాటకముందే క్రింద పడి కాళ్ళూ రెక్కలు విరక్కొట్టుకొని వెనక్కు చికిత్సకోసం వచ్చిన దోమల సంఖ్య మూడువందల ఏభై ఆరనీ. వెళ్ళిపోయిన భక్తుల భుజాలపై వెళ్ళిన దోమల ద్వారా కబురు తెలిసి. ఆసుపత్రికి రోగుల బంధువుల నెత్తెక్కి వచ్చిన దోమల సంఖ్య పదమూడువేల నాలుగువందల డబ్భై ఆరనీ అన్నాడాయన. 'ఆసుపత్రికే లాభం. దోమలెక్కువయ్యాయి' అన్నాడాయన కిలకిలా నవ్వి. నేను ఆసుపత్రి నుంచి డిస్చార్జి ఐ వచ్చిన రోజున ఆయన నాకు తను స్వంతంగా తయారు చేసిన ఒక సంకరజాతి దోమని బహూకరించాడు. ఈ వ్యాసం రాస్తున్నంతసేపూ అదే నన్ను కుడుతూంది.